# 14 నుండి జూనియర్ కార్యదర్శుల 'పంచాయతీ రాజ్ ఉద్యోగ గైడ్'

- తక్కు వ సమయంలో ఎక్కువ గంటలు
- నిపుణలో ప్రసారమైనవి విద్యలో మరుసటి రోజు
- టి-సాట్ సీఈవో శైలేష్ రెడ్డి

(టి.సాట్-సాఫ్ట్ నెట్)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగనున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరీక్ష కోసం టి-సాట్ నెట్వర్క్ ఛానళ్లు ప్రత్యేక పాఠ్యాంశాలు ప్రసారం చేయనున్నాయి.ఈ నెల 14వ తేదీ నుండి 'పంచాయతీ రాజ్ ఉద్యోగ గైడ్' పేరుతో బోధనాంశాలు ప్రసారం కానున్నాయి.

టి-సాట్ సీఈవో ఆర్.శైలేష్ రెడ్డి బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రసారాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గత కొంత కాలంగా అనేక పోటీ పరీక్షల బోధనాంశాలు ప్రసారం చేసిన ఘనత కలిగిన టి-సాట్ నెట్వర్క్ ఛానళ్లు నిపుణ, విద్యలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరీక్షకూ పాఠ్యాంశాలను అందించనున్నట్లు సీఈవో ప్రకటించారు.2018 పంచాయత్ రాజ్ చట్టం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అంశాలను కలుపుకుని ప్రభుత్వ ప్రకటించిన 12 సబ్జెక్టులకు సంబంధించి సిలబస్ ను అందించనున్నామన్నారు. అక్టోబర్ నాల్గవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా నిర్వహించే పరీక్షకు సమయం తక్కువగా ఉన్నందున అదనపు గంటలు ప్రసారం చేయనున్నామన్నారు. గతంలో మాదిరిగా ఒకే ఛానల్ లో కాకుండ రెండు ఛానళ్లు నిపుణ, విద్యలో ఈ ప్రసారాలు ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఉంటాయని సీఈవో వివరించారు.నిపుణ ఛానల్ లో ఉదయం ప్రసారమయ్యే పాఠ్యాంశాలు విద్య ఛానల్ లో సాయంత్రం, సాయంత్రం నిపుణలో ప్రసారమయ్యే పాఠ్యాంశాలు ఉదయం విద్యలో ప్రసారమౌతాయని శైలేష్ రెడ్డి వివరించారు. పరీక్షకు తక్కువ సమయం ఉన్నందున అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శైలైష్ రెడ్డి సూచించారు.

**యూట్యూబ్ లో...**

పోలీసు ఉద్యోగ అభ్యర్థుల కోసం గత రెండు నెలలుగా అందించిన పాఠ్యాంశాలు టి-సాట్ యూట్యూబ్ (www.youtube.com/softnettast) లో అందుబాటులో ఉంటాయని, వాటిని కూడా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సద్వినియోగ పర్చుకోవాలని సీఈవో శైలేష్ రెడ్డి సూచించారు. ఈ నెల 30వ తేదీన పోలీసు ఉద్యోగాలకు సంబంధించి చివరి పరీక్ష ఉన్నందును ఆ పాఠ్యాంశాలను అభ్యర్థులు టి-సాట్ యూట్యూబ్ ను అనుసరించాలని కోరారు.